ఉత్తమ సేవలు అందించాలి

ప్రభుత్వ అధికారులు ఉత్తమ సేవలు అందించాలని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహినుద్దీన్ అన్నారు. బుధవారం జీహెచ్ఎంసీ సర్కిల్ -13 ఏఎంఓహెచ్ డాక్టర్ అనూరాధ తన సిబ్బందితో కలిసి ఎమ్మెల్యేను సన్మానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండాలని, సమస్యలు గుర్తించి పరిష్కరించాలన్నారు. - మెహిదీపట్నం, డిసెంబర్ 6

కాలనీల అభివృద్ధికి కృషి చేస్తా

కాలనీల అభివృద్ధికి కృషి చేస్తానని నాంపల్లి ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్ అన్నారు. బుధవారం మెహిదీపట్నం డివిజన్ నందికాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మహ్మద్ జహంగీర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను సన్మానించారు.

- మెహిదీపట్నం, డిసెంబర్ 6

సీపీఆర్‌తో ప్రాణాలు కాపాడవచ్చు

అకస్మాత్తుగా గుండెపోటు వచ్చిన వ్యక్తులకు సీపీఆర్ చేయడం వల్ల ప్రాణాపాయం నుంచి కాపాడవచ్చని ఉస్మానియా అనస్థీషియా విభాగం హెచ్‌వోడీ డాక్టర్ పాండు నాయక్ అన్నారు. బుధవారం దవాఖాన అనస్థీషియా విభాగం ఆధ్వర్యంలో వైద్య విద్యార్థులకు సీపీఆర్‌పై అవగాహన కల్పించారు. కార్యక్రమాన్ని ఉస్మానియా మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శశికళారెడ్డి ప్రారంభించారు. ఆయన వైద్య విద్యార్థులకు సీపీఆర్ ఎలా చేయాలి.. అని స్వయంగా చేసి అవగాహన కల్పించారు. - సుల్తాన్‌బజార్, డిసెంబర్ 6

10న నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో మహాపడిపూజ

భాగ్యనగర్ అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో 10న నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో 18 పడులతో అయ్యప్పస్వామి సామూహిక మహా పడిపూజ నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశామని బాస్ అధ్యక్షుడు క్యాతం రాధాకృష్ణ, ప్రధాన కార్యదర్శి విజయ్ భాస్కర్, కోశాధికారి మెడిశెట్టి రాకేశ్ పేర్కొన్నారు. బుధవారం ఉస్మాన్‌గంజ్‌లోని బాస్ సంస్థ కార్యాలయంలో కార్యక్రమం బ్రోచర్‌ను ఆవిష్కరించారు. - అబిడ్స్, డిసెంబర్ 6

ఉస్మానియాలో మెరుగైన వైద్యం

సుల్తాన్‌బజార్, డిసెంబర్ 6 : మెరుగైన వైద్య సేవలందించేందుకు కృషి చేస్తున్నట్లు ఉస్మానియా దవాఖాన సూపరింటెండెంట్ బి.నాగేందర్ తెలిపారు. బుధవారం ఓపీ బ్లాక్‌ను ప్లాస్టిక్ సర్జరీ విభాగం హెచ్‌వోడీ డాక్టర్ నాగ ప్రసాద్, ఆర్ఎంవో డాక్టర్ ఎండీ రఫీ, డాక్టర్ సిద్దిఖీతో కలిసి పరిశీలించారు. సూపరింటెండెంట్ మాట్లాడుతూ.. ఆస్పత్రిలో జరుగుతున్న అభివృద్ధి పనులతో రోగులకు ఇబ్బందులు రాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. నిత్యం రెండు వేలకు పైగా రోగులు వైద్యం కోసం దవాఖానకు వస్తున్నట్టు తెలిపారు. రోగులు, రోగి సహాయకులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన వివరించారు.

అంబేద్కర్ చిరస్మరణీయుడు

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని బుధవారం నేతాజీ నగర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి నేతాజీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అబిడ్స్ చైర్మన్ పి గోవర్ధన్, అధ్యక్షుడు బాబురావు, ప్రధాన కార్యదర్శి జయబాబు పూలమాల వేసి నివాళులర్పించారు. గోవర్ధన్ మాట్లాడుతూ.. అంబేద్కర్ ఆదర్శప్రాయుడని, ఆయన అడుగుజాడలో నడుచుకోవాలని కోరారు. కార్యక్రమంలో లక్ష్మణ్‌రావు, రాజేశ్, హరి, శ్రీను, సునీల్‌రావు పాల్గొన్నారు. - అబిడ్స్, డిసెంబర్ 6

అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని అల్లబండ వాటర్ వర్క్స్ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి వాటర్‌వర్క్స్ ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ అధ్యక్షుడు జి.లక్ష్మీనారాయణ, బి.కొమురయ్య, ఎ. ఉదయ్‌కుమార్, అంజయ్య, షబ్బీర్, అనిల్ కుమార్, నర్సింగ్‌రావు, తదితరులు పూల మాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు.

- అబిడ్స్, డిసెంబర్ 6

సైఫాబాద్ సైన్స్ కళాశాలలో..

మాసాబ్‌ట్యాంక్ సైఫాబాద్ సైన్స్ కళాశాలలో అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాలను బుధవారం కళాశాల ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ ఆధ్వర్యంలో నిర్వహించారు. అంబేద్కర్ చిత్ర పటానికి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జే లక్ష్మణ్ నాయక్ పూలమాల వేసి నివాళుర్పించారు. కార్యక్రమంలో ఎన్‌సీసీ ఆఫీసర్ డాక్టర్ పల్లాటి నరేశ్, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ డాక్టర్ వెంకటేశ్వర్లు, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నవనీత, అలుమ్ని అసోసియేషన్ సభ్యులు ఏఆర్ బాలకృష్ణ, అధ్యాపకులు, నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. - సుల్తాన్‌బజార్, డిసెంబర్ 6

వివక్షత లేని సమాజం కోసం కృషి చేయాలి

సుల్తాన్‌బజార్, డిసెంబర్ 6 : వివక్షత లేని సమాజం కోసం వివిధ వర్గాల ప్రజలతో పాటు విద్యార్థులు కృషి చేయాలని ఓయూ తెలుగు శాఖ విభాగాధిపతి ప్రొఫెర్ సి.కాశీం అన్నారు. బుధవారం భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా నిజాం కళాశాల సోషియాలజీ విభాగం, ఎస్సీ, ఎస్టీ సెల్ ఆధ్వర్యంలో '' విద్యా సంస్థల్లో సామాజిక వివక్షతను నిర్మూలించడం '' అంశంపై కార్యక్రమం కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ భీమా అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్ర పటానికి ఆయన తో పాటు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ భీమా పూలమా ల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డాక్టర్ భీననవేణి రామ్‌షెఫర్డ్, ఇప్లూ యూనివర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ వెంకటేశ్ వడిత్య, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.ఉపేందర్‌రెడ్డి, సోషియాలజీ విభాగం ఇన్‌చార్జి హెడ్ డాక్టర్ దీకొండ తిరుపతి, బీసీ సెల్ కో - ఆర్డినేటర్ డాక్టర్ సీహెచ్ వెంకటేశ్వర్లు, పీఆర్వో డాక్టర్ సీహెచ్ పరంధాములు, స్టూడెంట్ అడ్వైజర్ మహమ్మద్ అలీ, తెలుగు శాఖ అధిపతి డాక్టర్ వేల్పుల కుమార్, డాక్టర్ పి.మాలతి, డాక్టర్ బీవై మమత పాల్గొన్నారు.

అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నిజాం కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ భీమా, ఓయూ తెలుగు విభాగాధిపతి డాక్టర్ కాశీం

విశ్వ వైతాళికుడు బాబా సాహెబ్ అంబేద్కర్

అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియంలో అంబేద్కర్ మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో సాయంత్రం ' విశ్వ వైతాళికుడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ' అంశంపై సమాజ శాస్త్ర శాఖ సీనియర్ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి స్మారకోపనాన్యాసం చేశారు. అంబేద్కర్ ఆలోచనలు ఆచరణలో పెట్టి అన్నివర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వాలు కృషి చేయాలని సూచించారు. - తెలుగు యూనివర్సిటీ, డిసెంబర్ 6

అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా గోషామహల్‌లోని ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే టి.రాజా సింగ్ పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ట్యాంక్‌బండ్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు అంబేద్కర్, రవి, శివ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

- అబిడ్స్, డిసెంబర్ 6

లంగర్‌హౌస్ లక్ష్మీనగర్ చౌరస్తాలో జరిగిన అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్వాన్ ఎమ్మెల్యే అభ్యర్థి మిత్రకృష్ణ, నాయకులు కె.సి.శేఖర్ రెడ్డి, జాతీయ ఎస్సీ కమిషన్ మాజీ సభ్యులు రాములు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలు వేసి నివాళులర్పించారు.

- మెహిదీపట్నం, డిసెంబర్ 6

BEFORE THE HON'BLE TRIBUNAL TELANGANA ENDOWMENTS AT HYDERABAD
O.A. No. 51 of 2017

Between:
1. The Asst. Commissioner, Endowments Department, Hyderabad District & another,
...Applicants
And
1) Sri Bharat, died per LR,
To
Smt.Sapna, W/o late Bharat, R/o. H.No. 14-9-635, Jumerath Bazar, Hyderabad 500 012.

As per Orders of the Hon'ble Endowments Tribunal, Barkatpura, Hyderabad in IA No.711/2023 in OA No.51/2017 dt.15.11.2023. You are hereby informed to appear before the Hon'ble Tribunal at D.No.3-4-8, Bhoomannagalli, Barkatpura, Hyderabad-27 on dt. 14-12-2023 at 10.30 a.m., personally or through your counsel, failing which the tribunal will pass orders.

(By orders of the Hon'ble Endowments Tribunal, Hyderabad)
(MAHANT SANJAY DAS) EXECUTIVE OFFICER ENDOWMENTS DEPARTMENT, GOVERNMENT OF TELANGANA, HYDERABAD.
Sri Ramchandraji Mutt,
Jumerath Bazar, Hyderabad
Rep.by its Mahant-Sri Sanjay Das Vaishnav..
CELL NO.9704368652

కార్వాన్ నియోజకవర్గం లంగర్‌హౌస్ డివిజన్ ఇబ్రహీంబాగ్‌లో అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇబ్రహీంబాగ్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు వినాయక దయానంద్, ఎ.పరమానందం, వి.ఎస్.రాజు, రాకేశ్ పటేల్, వి.శ్రీనివాస్ పాల్గొన్నారు. - మెహిదీపట్నం, డిసెంబర్ 6

శాస్త్రీయ లలిత కళలు మన ప్రాచీన సంపద

శాస్త్రీయ లలిత కళలు మన ప్రాచీన సంపద అని టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు. కీర్తి ఆర్ట్స్ అకాడమీ, సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో కార్తిక మాసమహోత్సవం, పూర్వ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా నృత్యహారం, అవార్డుల ప్రదానం కార్యక్రమాన్ని బుధవారం రవీంద్రభారతిలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల శ్రీనివాస్‌గుప్త విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో వనపర్తి అడిషనల్ ఎస్పీ రామదాస్ తేజావత్, సంఖ్యాశాస్త్ర నిపుణుడు దైవజ్ఞశర్మ, డాక్టర్ వీబీ వసంతరాయలు, కొండవీటి జయప్రసాద్, ఉమేశ్ చంద్ర, కీర్తి ఆర్ట్స్ అకాడమీ సాంస్కృతిక సంస్థ వ్యవస్థాపకురాలు బింధులీమ పాల్గొన్నారు. - రవీంద్రభారతి, డిసెంబర్ 6